క్లుప్తంగా

దివ్యాంగులకు వస్త్రదానం


దివ్యాంగులకు వస్త్రాలు అందజేస్తున్న రాము

నర్సీపట్నం : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని శ్రీరామాంజనేయ బట్టల వ్యాపారి రాము దివ్యాంగులకు ఉచితంగా వస్త్రాలు పంపిణీ చేశారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లోని 500 మందికి వస్త్రాలు అందజేశారు. ఆయనకు మేము సైతం దివ్యాంగుల సమాఖ్య సంఘం ప్రెసిడెంట్ మద్దు నరేష్ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ టి.కుమార్, అదిరెడ్డి ప్రసాద్, శెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

మర్రిపాలెంలో వైద్యశిబిరం


మర్రిపాలెంలో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులు

నాతవరం : కాలానుగుణంగా వస్తున్న వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాతవరం పీహెచ్సీ వైద్యాధికారి ప్రసన్న అన్నారు. మర్రిపాలెం గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు, ఈ శిబిరంలో 89మంది రోగులను పరిక్షించి మందులు పంపిణీ చేశారు. పలువురు రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలు గర్భిణులకు తనిఖీలు చేశారు.

ఘనంగా వెంకన్న తిరువీధి


మేలుకొలుపులు నిర్వహిస్తున్న భక్తులు

మాడుగుల : స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామి వారిని గ్రామంలో ఊరేగించారు. స్వామివారు ఏడాది కొకసారి ఇళ్ల ముందుకు రావడంతో ఎదురుగా వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


కె.కోటపాడులో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కె.కోటపాడు : కె.కోటపాడులో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్ను ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ చేతుల మీదుగా ఈ క్యాలెండర్ను ఆవిష్కరింపజేశారు. ఉపాధ్యాయులను ఐకమత్యంతో నడిపించడంతో పాటు వారికి గల హక్కులను సాధించేందుకు పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని సంఘ రాష్ట్ర కార్యదర్శి అడిగర్ల సత్యంనాయుడు, మండల శాఖ అధ్యక్షుడు పోతల నాయుడు, ప్రధాన కార్యదర్శి ఇమంది ప్రవీణ్ అన్నారు. సంఘ సభ్యులు బోకం సన్నిబాబు, ఆచారి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాకవరపాలెం : మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్శాఖ డీఈ రామకృష్ణ తెలిపారు. మాకవరపాలెంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా సరఫరా నిలిపివేస్తామన్నారు. మాకవరపాలెం, శెట్టిటపాలెం, గిడుతూరు, బూరుగుపాలెం, జి.కోడూరు, లచ్చన్నపాలెం ఫీడర్ల పరిధిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తామని బుధవారం తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.


రోలుగుంటలో వీధుల్లో స్నేహితులను కలిసి గ్రీటింగ్, చాక్లెట్లు పంచుకుంటున్న చిన్నారులు


మాజీ ఏఎంసీ చైర్మన్కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ, మండల వైఎస్సార్సీపీ నేతలు


వడ్డాదిలో జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఆనందోత్సాహాలతో న్యూఇయర్ వేడుకలు

- నేతలకు శుభాకాంక్షల వెల్లువ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు


మాడుగులఎంపీపీ రాజారామ్కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సర్పంచ్ కళావతి తదితరులు


ఎంపీపీ రాజారామ్కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు


దేవరాపల్లిలో ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ సత్యంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు

మాడుగుల : నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలో గల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్కు పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ వేమవరపు రామధర్మజకు కూడా పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కె.కోటపాడు : మండలంలో నూతన సంవత్సరం నేపథ్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కె.కోటపాడులో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్కు పలువురు సర్పంచ్, ఎంపీటీసీ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలను తెలిపారు.

బుచ్చెయ్యపేట : ఆంగ్ల సంవత్సరాది వేడుకలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వడ్డాదిలో స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబును కలిసి పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుచ్చెయ్యపేటలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎస్ఐలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గొలుగొండ : మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారిని ఉపాధి హామీ సిబ్బంది మహిళలు కలిసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఏఎల్పురంలో మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు నివాసం వద్ద ఎంపీపీతో పాటు మండల వైఎస్సార్సీపీ నేతలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కస్తూర్బా బాలికల వసతిగృహం వద్ద విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రోలుగుంట : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. మంగళవారం అర్ధరాత్రి బాణ సంచా కాల్చి సంబరాలు జరిపారు. కేక్లు కట్ చేసుకొని ఒకరికొకరు తినిపించుకున్నారు. బుధవారం ఉదయం సర్పంచ్లు, ఎంపీటీసీలు తమ ఎమ్మెల్యేలను, ఎంపీపీలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రోలుగుంట, కె.నాయుడుపాలెం, కొమరవోలు చర్చిల వద్ద ప్రార్థనలు జరిపి, విశ్వాసులకు భోజన కార్యక్రమాలు నిర్వహించారు.

చీడికాడ: నూతన సంవత్సరంలో జిల్లాలోని అన్ని వర్గాల వారు ఆనందంగా గడపాలని ఎంపీపీ కురచా జయమ్మ ఆకాంక్షించారు. మంగళవారం అప్పలరాజుపురంలోని తన స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు రాజుబాబు, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి కొండబాబు, వైఎస్సార్సీపీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

నాతవరం : నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఎంపీపీ లక్ష్మణమూర్తి , జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్సకు బోకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మాకవరపాలెం: నూతన సంవత్సరం సందర్భంగా ఎంపీపీ రుత్తల లక్ష్మి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, తహసీల్దార్ రామారావు, ఎస్ఐ దామోదర్నాయుడులను అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరాపల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యంకు మండల స్థాయి అన్ని శాఖల అధికార్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగుల సమక్షంలో ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ సత్యం కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులకు ఎంపీపీ, జెడ్పీటీసీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎ.కొత్తపల్లిలో సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మిలను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కేక్ను కట్ చేసి పంచారు. ఎంపీడీవో సువర్ణరాజుకు పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ పి.లక్ష్మీదేవికి వీఆర్వోల శుభాకాంక్షలు తెలియజేశారు.


కోటపాడులో ఎంపీపీ జగన్మోహన్కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీవో అప్పలరాజు


తహసీల్దార్ పి.లక్ష్మీదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీటీ అప్పారావు


ఎంపీడీవో సువర్ణరాజుకు శుభాకాంక్షలు చెబుతున్న ఏవో లక్ష్మీనారాయణ, పంచాయితీ కార్యదర్శులు

కొత్త వెలుగులు నింపాలి

- మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులకు శేయోభిలాషులు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా 2025లో సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్చైర్మన్ తమరాన అప్పలనాయుడు, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, గజ్జలపు మణికుమారి, సాగిన లక్ష్మణ్మూర్తి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మహిళా నాయకులు బయపురెడ్డి గణమ్మ, గంటా లలిత, లోకవరపుశారద, కౌన్సిలర్లు సర్పంచ్లు, జెడ్పీటీసీలు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే గణేష్, కళావతి దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


మాకవరపాలెంలో ఎంపీపీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వివిధ శాఖల సిబ్బంది


ఎంపీపీ లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ అప్పలనర్సకు పంచాయతీ కార్యదర్శుల శుభాకాంక్షలు

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం..


వైఎస్సార్సీపీ యూత్ నాయకులు ఈశ్వరరావు

నర్సీపట్నం : మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్పై అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే అదే రీతిలో టీడీపీ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధుకు గుణపాఠం చెబుతామని వైఎస్సార్సీపీ యూత్ నాయకులు అల్లంపల్లి ఈశ్వరరావు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యేను ఏకవచనంతో దూషించడం మధుకు తగదన్నారు. ప్రొటోకాల్ గురించి మాట్లాడే అర్హత మధుకు లేదన్నారు. స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలిసినా మున్సిపల్ చైర్పర్సన్ సుబ్బలక్ష్మి రాలేదని మాట్లాడడం సమంజసం కాదన్నారు. స్పీకర్ ప్రమాణం స్వీకారం రోజున 10 గంటలకు చైర్పర్సన్కు మున్సిపల్ అధికారులు సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకోకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడడం పద్ధతి కాదన్నారు. వైఎస్సార్సీపీ భూస్థాపితం అయిపోయిందనటం హాస్యస్పదంగా ఉందన్నారు. భూస్థాపితమైన టీడీపీని బీజేపీ, జనసేన నిలబెట్టాయన్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. వైఎస్సార్సీపీ ప్రజల గుండెల్లో ఉన్న పార్టీ.. ఎవరూ ఏమి చేయలేరు.. దమ్ము ఉన్న నాయకుడు కనుకనే మాజీ ఎమ్మెల్యే గణేష్కు నియోజకవర్గ ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందన్నారు.

సందిగ్ధంలో బాక్సింగ్ రింగ్

- నిలిచిపోయిన నిర్మాణ పనులు
- నిరుత్సాహంలో బాక్సింగ్ క్రీడాకారులు


పిల్లర్లస్థాయిలో నిలిచిన బాక్సింగ్ రింగ్ ఇండోర్ హాల్


మైదానంలో తర్ఫీదు పొందుతున్న బాక్సింగ్ క్రీడాకారులు

నర్సీపట్నం : పట్టణంలో చేపట్టిన బాక్సింగ్ రింగ్ ఇండోర్ హాల్ నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఇక్కడ రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తూ పతకాలు సాధించిన క్రీడాకారుల కోసం గత ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బాక్సింగ్ రింగ్ నిర్మాణానికి సంకల్పించారు.ప్రత్యేక గ్రాంటు తీసుకువచ్చారు. దీంతో బాక్సింగ్ క్రీడాకారులు సంతోషించారు. స్కేటింగ్ రింక్ ఆవరణలో ఉన్న స్థలంలో బాక్సింగ్ రింగ్, ఇండోర్ మాల్ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ శంకుస్థాపన చేశారు. అర్అండ్బీ అధికారులు పనులు చేపట్టారు. స్కేటింగ్ రింక్ ఆవరణలో బాక్సింగ్ రింగ్ నిర్మించవద్దని, బాక్సింగ్కు వేరేచోట స్థలం ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు అధికారులకు సూచించారు. దీంతో రూ.7 లక్షల వరకు జరిగిన పనులు మధ్యలో నిలిచిపోయాయి. ఏడు నెలలు అవుతున్నా స్థల కేటాయింపు జరగకపోవడంతో బాక్సింగ్ రింగ్ నిర్మాణం సందిగ్ధంలో పడింది. బాక్సింగ్ క్రీడాకారులు తర్ఫీదు పొందేందుకు నర్సీపట్నం మున్సిపాలిటీలో బాక్సింగ్ రింగ్ ఇండోర్ హాల్ నిర్మాణానికి 2023లో అప్పటి ఎమ్మెల్యే గణేష్ అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ గ్రాంటు నుంచి రూ.60 లక్షలు మంజూరు చేశారు. ఎక్కడా సరైన స్థలం లేకపోవడంతో అర్అండ్బీ అధికారులు స్కేటింగ్ రింక్ ఆవరణలోని ఆరు సెంట్ల స్థలంలో బాక్సింగ్ రింగ్ హాల్ నిర్మాణ పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదలు పెట్టారు. ప్రస్తుతం పిల్లర్లస్థాయిలో నిలిచిపోయింది. స్కేటింగ్ రింక్ మరింత డెవలప్మెంట్ చేయాల్సి ఉన్నందున బాక్సింగ్ రింగ్ కట్టవద్దని స్పీకర్ ఆదేశించడంతో అర్అండ్బీ అధికారులు పనులు నిలిపివేశారు. నింజాస్ అకాడమిలో శిక్షణ పొందుతున్న బాక్సింగ్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. బాక్సింగ్ రింగ్ లేక ఎన్టీఆర్ మైదానంలో ప్రాక్టీస్ చేసి, రింగ్లో పోటీ పడేందుకు క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. బాక్సింగ్ రింగ్ ఉంటే శిక్షణకు ఉపయోగకరంగా ఉంటుందని బాక్సింగ్ క్రీడాకారులు పేర్కొంటున్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం మరో చోటైన రింగ్ నిర్మించాలని బాక్సింగ్ క్రీడాకారులు కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా స్పోర్ట్స్ అధికారి రమణను వివరణ కోరగా స్కేటింగ్ రింగ్ కాంపిటీషన్ రింగ్గా అభివృద్ధి చేయాల్సి ఉన్నందున, బాక్సింగ్ రింగ్కు వేరే చోట స్థలం కేటాయిస్తామని స్పీకర్ సూచించారు. మున్సిపల్ అధికారులు పరిశీలన చేస్తున్నారు. స్థలం అప్పగించిన వెంటనే బాక్సింగ్ రింగ్ పనులు చేపడతామని ఆయన తెలిపారు.

చింతలపూడిలో సీపీఎం నిరసన నేడు

దేవరాపల్లి : అదాని హైడ్రో ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా చింతలపూడి పంచాయతీ సమ్మెద సమీపంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి జరిగే నిరసన కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు తదితరులు హాజరవుతారని వెంకన్న తెలిపారు.

కాశీపురం సియోను చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

దేవరాపల్లి : కాశీపురం సియోను ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిస్సీ మినిస్ట్రీస్ డైరక్టర్ బిషప్ గొర్లి టైటస్ వాక్యోపదేశం చేసి ఏసు క్రీస్తు గొప్పతనాన్ని వివరించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరిపై లోక రక్షకుడైన ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రేస్ టైటస్ జీసెస్ గీతాలను ఆలాపించారు. కాశీపురం, నల్లబిల్లి, నాగయ్యపేట, దేవరాపల్లి, మామిడిపల్లి గ్రామాల నుండి వచ్చిన విశ్వాసులకు వాగ్దానం కార్డులను టైటస్, గ్రేస్ దంపతులు అందజేశారు. అనంతరం టైటస్, గ్రేస్ టైటస్ దంపతులను స్థానిక విశ్వాసులంతా ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం


వీరవల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో భజన కార్యక్రమములో పాల్గొన్న భక్తులు

మాడుగుల రూరల్: మండలంలో వీరవల్లి అగ్రహారం గ్రామములో ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామములో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటలు వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే ఉదయం మేలుకోలుపు కార్యక్రమంలో భాగంగా పుర వీధుల్లో భక్తి పాటలతో ఉరేగింపు చేస్తున్నారు. నెల గంట నుంచి భోగి పండగ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్త బృందం సభ్యులు పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీకి నేతల శుభాకాంక్షలు


ధర్మశ్రీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ రాజారామ్ తదితరులు

మాడుగుల రూరల్: కె.జె.పురంలో మాజీ ప్రభుత్వ విప్, చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఫామ్ హౌస్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చోడవరం చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, చోడవరం సీనియర్ వైఎస్సార్సీపీ నాయకులు శరగడం సిమ్మునాయుడు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ అహ్మద్ ఉన్నీసా, బుచ్చెయ్యపేట మండల పరిషత్ ఉపాధ్యక్షులు దొండా లలితా నారాయణమూర్తి, మద్దాల రమణ, సకలా సూరిబాబు, చెల్లంనాయుడు, సయ్యపురెడ్డి నారాయణరావు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా సింహాద్రి అప్పన్న ఆలయ వార్షికోత్సవం


సింహాద్రప్పన్న వార్షికోత్సవ పూజల్లో భక్తులు

కె.కోటపాడు : గొండుపాలెం గ్రామస్తులు సింహాద్రప్పన్న ఆలయ 9వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరిపారు. వార్షికోత్సవ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన గౌరీ సేవా సంఘం వారు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం గ్రామంలో సింహాద్రప్పన్న ప్రతిరూపంగా కొలిచే తోడపెద్దుతో పాటు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో గల ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద సందడి


వైఎస్సార్సీపీ కార్యాలయంలో ధర్మశ్రీకి శుభాకాంక్షలు చెబుతున్న ప్రజాప్రతినిధులు

చోడవరం : చోడవరం వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాల నుంచి వందలాది మంది కార్యకర్తలు వచ్చి ధర్మశ్రీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెద్దసంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలిరావడంతో కార్యాలయం ఎంతో సందడిగా మారింది. ఈ నూతన సంవత్సరంలో అంతా ఆనందంగా సోదరి భావంతో కలిసి ఉండాలని ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆకాంక్షించారు. టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజును, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. చోడవరం తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీఓ ఆంజనేయులు, ఈఓఆర్డీ మహేష్, సీఐ అప్పలరాజు, జెడ్పీటీసీ మారిశెట్టి విజయ శ్రీకాంత్ను అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గూనూరు మిలట్రీనాయుడును పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో జరిగిన వేడుకల్లో ఎండీ సన్యాసినాయుడును కార్మికులు, యాజమాన్య సిబ్బంది, సెక్యూర్టీ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

4న వినికిడి యంత్రాల పంపిణీకి వైద్య శిబిరం


నాతవరం పీహెచ్సీ వైద్యాధికారి ప్రసన్న

నాతవరం : వినికిడి సమస్య ఉన్న వారికి ఈనెల 4వ తేదీన నర్సీపట్నంలో ఉచితంగా వినికిడి యంత్రాలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని నాతవరం పీహెచ్సీ వైద్యాధికారి ప్రసన్న అన్నారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబరు 30వ తేదీన నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో వినికిడి సమస్య ఉన్న వారిని పరిక్షించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. ఆ రోజు డివిజన్ స్థాయిలో గల అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో వినికిడి సమస్య ఉన్నవారు రావడంతో తక్కువ మందిని మాత్రమే పరీక్షించడం జరిగిందన్నారు. సమయం చాలక చాలా మందిని పరిక్షించకపోవడంతో అధిక సంఖ్యలో వెనుదిరిగారన్నారు. ఈ విషయంపై వైద్యశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండలాలు వారీగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారన్నారు. నాతవరం మండలం వారికి 4వ తేదీన శనివారం ఉదయం 10 గంటల నుంచి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్యులతో వినికిడి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వైద్య శిబిరానికి వెళ్లే వారు ఆధార్ కార్డు , రేషన్ కార్డు జెరాక్స్ కాపీలు, రెండు పాస్ ఫొటో సైజు ఫొటోలు వెంట తీసుకెళ్లాలన్నారు.

మూడురోడ్ల కూడలి వద్ద రాకపోకలకు అంతరాయం


పీహెచ్సీకి వెళ్లే కూడలి వద్ద హెచ్చరిక బ్యానర్లు


కూలిన కాలువ వద్ద చేరిన గ్రామ యువత

రోలుగుంట : బుచ్చింపేటలో మెయిన్ రోడ్డులో మూడు రోడ్ల కూడలి వద్ద కాలువ కూలిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ ప్రాంతంలో నిత్యం వచ్చి పోయే వాహనాలకు ప్రమాదాలను నిలువరించేందుకు గ్రామస్తులు పీహెచ్సీ కూడలి వద్ద, గ్రామంలో మెయిన్ రోడ్డు కూడలి వద్ద ముందస్తు హెచ్చరికలు చేపట్టారు. ప్రధాన రహదారి మూడురోడ్ల కూడలి వద్ద కాలువ కూలిపోయినందున భారీ వాహనాలు మరో దారిలో వెళ్లాలని హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేశారు. కూలిపోయిన కాలువ వద్ద స్థానికులు ఆటోవాలాలకు, ఈ మార్గంలో వచ్చి పోయే భారీ వాహనాలకు, పట్టణ ప్రాంతాలకు ఈ మార్గంలో విద్యార్థులను తీసుకెళ్లే స్కూలు బస్లకు సమాచారం ఇచ్చి ప్రమాదాలు జరగకుండా కృషి చేయాలన్నారు.

22 బస్సుల్లో హైందవ శంఖారావం సభకు


సమావేశంలో మాట్లాడుతున్న రామకొండలరావు

మాడుగుల రూరల్ : ఈ నెల 5 వ తేదీన గన్నవరం వద్ద జరిగే హైందవ శంఖారావం సభకు చీడికాడ, మాడుగుల మండలాల నుంచి 22 బస్సులు ద్వారా హిందూ బంధువులు తరలి వెళ్లనున్నట్టు హైందవ శంఖారావం చీడికాడ, మాడుగుల మండలాలకు చెందిన ఖండప్రముఖ్ రాపేట రామకొండలరావు పేర్కొన్నారు. కె.జె.పురం జంక్షన్లో గల కళ్యాణవెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం రెండు మండలాలకు చెందిన హైందవ శంఖారావం ధార్మిక సంఘాలు, వి.హెచ్.పి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రెండు మండలాల సమరతాసేవా ఫౌండేషన్ ప్రచారక్ తవ్వా సన్యాసిశెట్టి తదితరులు పాల్గొన్నారు.